03.03.2020

సచివాలయం.

- పురా పథకంపై సచివాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీక్ష.
- సమీక్షలో పాల్గొన్న పిఆర్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ గోపాలకృష్ణ ద్వివేది, టూరిజం ఎండి శ్రీ ప్రవీణ్ కుమార్, కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ ఇంతియాజ్ అహ్మద్, మైలవరం ఎమ్మెల్యే శ్రీ వసంత కృష్ణప్రసాద్ తదితరులు.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల భాగస్వామ్యంతో 2014లో ''పురా'' పథకం కింద కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నం, కొండపల్లి పంచాయతీలకు కేటాయించిన పనులపై సచివాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీక్షించారు. పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ గోపాలకృష్ణ ద్వివేది, టూరిజం ఎండి ప్రవీణ్ కుమార్, కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ ఇంతియాజ్ అహ్మద్, మైలవరం శాసనసభ్యుడు శ్రీ వసంత కృష్ణప్రసాద్ లతో పాటు పలువురు అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పురా పథకం కింద ఇబ్రహీంపట్నం, కొండపల్లి పంచాయతీలకు తాగునీటి కోసం దాదాపు ఏడు కోట్ల రూపాయలను ఖర్చు చేశామని అధికారులు వివరించారు. అయితే పురా పథకం ను కేంద్రప్రభుత్వం నిలిపివేయడం వల్ల ఈ పథకం పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని అన్నారు. ప్రస్తుతం పురా పథకం ద్వారా వచ్చిన నిధులు కొంతమేర ఇంకా జిల్లా డిఆర్ డిఎ విభాగంలో వున్నందున వాటితో మిగిలిన పనులు పూర్తి చేయాలని మైలవరం ఎమ్మెల్యే శ్రీ వసంత కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారు. కొండపల్లి ఖిల్లా, పవిత్రసంగమం, కొండపల్లి బొమ్మలు ఇదే ప్రాంతంలో వుండటం వల్ల టూరిజం అభివృద్ధికి సైతం చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రసిద్ది చెందిన కొండపల్లి ఖిల్లాపై మంచినీటి సమస్య లేకుండా చూడాలని, అలాగే పురా పథకం కూడా నిలిచిపోయినందన అసంపూర్తిగా జరిగిన మంచినీటి పథకం పనులను కూడా ప్రారంభించేందుకు తీసుకోవల్సిన చర్యలపై అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.